


## నూరు శాతం ఇకెవైసి పూర్తి చేయాలి

**ప్రజాశక్తి-ఆత్రేయపురం**

జగనన్న విద్యా కానుక ఇట్లు అందించిన విద్యార్థులకు నూరు శాతం ఇకెవైసి పూర్తి చేయాలని వెల్ఫేర్ మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఎంపిడిఒ నాతి బుజ్జి ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వెల్ఫేర్ మరియు ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ 2005 సంవత్సరం తర్వాత పుట్టిన ప్రతి ఒక్కరు పాఠశాల లేదా కళాశాలలో ఉండేలా బడి బయట పిల్లలను గుర్తించి వాలంటీర్ల ద్వారా వారిని పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నాడు-నేడు పాఠశాలలకు కావలసిన ఫర్నీచర్ కు ప్రతిపాదనలు పంపాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ పి.సాహెబ్, మండల ఇంజినీరింగ్ అధికారి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**ప్రజాశక్తి-అమలాపురం**

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి, సిఎం ఓ కార్యాలయం అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రస్థాయి న్కార్డ్ కమిటీ మీటింగ్ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి మాదకద్రవ్యాలను సరఫరా మూలాలను అరికట్టడంతో పాటు సమాజంలో వాటికి డిమాండ్ను పూర్తిగా తగ్గించి అరికట్టేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఒరిస్సా చతీస్ గడ్ వంటి పక్క రాష్ట్రాల నుండి గంజాయి ఉత్పత్తి కాకుండా ప టిష్టమైన చర్యలు జిల్లా యం త్రాంగాలు చేపట్టాలన్నారు. గత మూడు సంవత్సరాలుగా గంజాయి రవాణా సింథటిక్ డ్రగ్స్ సీజ్ , అంశాలపై సమీక్షించారు. గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా ఇతర ఆహార పంటలు సాగు చేయించాలని ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మానవ శరీరానికి మిక్కిలి హాని



కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పి ఎన్. శ్రీధర్

కలిగిస్తాయన్నారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనమన్నారు. మాదక ద్రవ్యాల నిరోధాని కి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసిందన్నారు. ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపా రం చేసేవారు, కలిగివున్న వారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హు ల న్నారు. ముఖ్యంగా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, కలెక్టరేట్ సెక్షన్ అధికారి రమణకుమారి తదితరులు పాల్గొన్నా రు.

**జాబ్ మేళాతో యువతకు ఉపాధి**

ఆసక్తి కలిగిన సేవా రంగాలలో లేదా పరిశ్రమ లలోనూ ఉపాధి అవకాశాలను పొంది స్వశక్తితో తమ కాళ్లపై తాము నిలబడే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు స్పందన హాల్లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఆయన పాల్గొని నిరుద్యోగ యువతతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత పరిశ్రమలు సేవా రంగాల సమన్వయంతో అమలు కాపాడుతున్న జాబ్ మేళా ద్వారా మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పొందాలని ఆకాంక్షించారు. నిరుద్యోగ యువత విద్యార్హతలు శిక్షణ కోర్సులలో తర్ఫీదు వంటి అంశాలను ఆయన ఆప్యాయంగా నిరుద్యోగ యువతను అడిగి ఉద్యోగ అవకాశాలు పొందాలని శుభాకాంక్షలు తెలియ జేశారు.

## న్యాయవాదులకు రక్షణ చట్టం అమలుకు డిమాండ్

**ప్రజాశక్తి-అమలాపురం**

న్యాయవాదులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అమలాపురం కోర్టు సముదాయ ప్రాంగణంలో న్యాయవాదులు నిరసన చేపట్టారు. అఖిల భారత న్యాయవాదుల సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ఎండి.ఆజామ్ మాట్లాడుతూ న్యాయవాదులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయవాదులకు బెనిఫిట్ ఫండ్ కింద రూ.100 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి రూ.25 కోట్లు మాత్రమే కేటాయించారని, మిగిలిన రూ.75 కోట్లు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎవరైనా న్యాయవాది చనిపోతే రూ.10 లక్షలు చెల్లించాలని,లా నేస్తం సక్రమంగా అమలు చేయాలని కోరారు.ఈ నిరసనలో అమలాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యూపీ. లక్ష్మణరావు, చింతపల్లి అజయ్ కుమార్, అడపా ప్రసాద్, సయ్యద్ హమీద్ బాషా తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో ముమ్మిడివరం ఐఎఎల్ శాఖ ఆధ్వర్యంలో ప్లకార్డులను ప్రదర్శించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆంధ్ర రాష్ట్ర శాఖ వారి పిలుపుమేరకు ముమ్మిడివరం ఐఎఎల్ శాఖ ప్రెసిడెంట్



అమలాపురం కోర్టు వద్ద న్యాయవాదుల నిరసన

కోన వెంకట శ్రీనివాస్ మరియు జిల్లా సభ్యులు కుచర్లపాటి తాతమ్మ రాజు ఆధ్వర్యంలో న్యాయవాదులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరియు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఇంప్లీఎడ్ చేయమని, న్యాయవాదులు డెత్ బెనిఫిట్స్ రూ.10 లక్షలకు పెంచమని, లానేస్తం జూనియర్ న్యాయవాదులకు ప్రతినెల ఇచ్చే విధంగా తదితర సమస్యల మీద త్వరితగతిన పరిష్కరించాలని కోర్టు బయట ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కె. తాతం రాజు, ఎం.అలిహసన్ ఐఎఎల్ ముమ్మిడివరం శాఖ అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, సెక్రెటరీ గుత్తుల శ్రీనివాసరావు, ముమ్మిడివరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఎల్వి.ప్రసాద్రావు, ఐఎఎల్ ముమ్మిడివరం శాఖ సభ్యులైన పివివిఎస్ఎన్ మూర్తి, మూడే వెంకట్రావు, జివి.రామారావు, పలివెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారధి అప్రోచ్ పనులు వారంలోగా పూర్తి చేయాలి

**'ప్రజాశక్తి' కథనానికి స్పందన**

**ప్రజాశక్తి - మామిడికుదురు**

అప్పనపల్లి ఉచ్చులవారి పేట సమీపంలో పాటురేవుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు మంగళవారం పరిశీలించారు. జూన్ 10న 'వారధి అప్రోచ్ పనులపై' ప్రచురితమైన ప్రజాశక్తి కథనానికి కలెక్టర్ స్పందించి వచ్చి పరిశీలించారు. వరద సీజన్ కావడంతో వారం రోజుల లోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాశర్లపూడిలంక - లూటుకుర్రు ల మధ్య డ్రైయిన్ పై శిథిలావస్థకు చేరిన కల్వర్టును పరిశీలించారు. జూన్ 18న 'కుంగుతున్న కాజ్ వే లు' ప్రజాశక్తి కథనానికి కలెక్టర్ స్పందించి పరిశీలించారు. వీటి పున్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. జెడ్పిటిసి సభ్యులు కె.అంజిబాబు, సర్పంచ్లు అడబాల రామ సత్యనారాయణ, తెలగారెడ్డి



వారధి అప్రోచ్ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

సూర్యప్రకాశరావు లు వారి వెంట ఉన్నారు.

## సుస్థిర పాలనే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాశక్తి-రామచంద్రపురం**

సుస్థిర పాలన అందించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు.మంగళవారం మంత్రి జగనన్నకు చెబుదాం అనుసంధానంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సుస్థిర పాలన అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటిలో ప్రతిష్టాత్మకమైనది జగనన్నకు చెబుదాం అనుసంధానంగా జగనన్న సురక్ష కార్యక్రమం ఒకటన్నారు. కార్యక్రమంలో మంత్రితోపాటు రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని, గ్రామ సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ, ఎంపిటిసి సభ్యుడు సుధాకర్, జెడ్పిటిసి సభ్యురాలు వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పండు గోవిందరాజు, తహశీల్దార్ తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** నేలటూరు గ్రామ సచివాలయంలో సర్పంచ్ కుక్కల వీరన్న ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్పిటిసి సభ్యుడు వీర వెంకట సూర్యనారాయణ మూర్తి,



కార్యక్రమంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న మంత్రి వేణు

ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి, తహశీల్దార్ కె.సూర్యారావులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గ్రామాల అభివృద్ధికి చర్యలు

**ప్రజాశక్తి - ఆలమూరు**

ఉన్నాథ్ భారత్ అభియాన్ ద్వారా గ్రామాల్లో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారంలో భాగంగా ఆయా గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధిని సాధించేందుకు చర్యలు చేపట్టామని ఆంధ్ర యూనివర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ పావని అన్నారు. మంగళవారం ఆమె రాజీవ్ గాంధీ కాలేజీ సిబ్బంది, విద్యార్థులతో కలసి చొప్పెల్లను సందర్శించారు. ముందుగా గ్రామంలో సర్పంచ్ దంగేటి చంద్రకళ అధ్యక్షతన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో శ్రీకాకుళం మొదలు పశ్చిమ గోదావరి వరకు ఉమ్మడి ఐదు జిల్లాల్లో 7,683 కాలేజీలు ఉన్నాయన్నారు. ఇందులో భాగంగా రహదారులు, డ్రెయిన్లలో ఎరుకుపోయిన చెత్త



మాట్లాడుతున్న ఎయు రీజినల్ కోఆర్డినేటర్ పావని

తరలింపులు వంటి వాటిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకోసం స్థానిక సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సహకారాన్ని కోరుతున్నట్లు ఆమె తెలిపారు. వీటి నిమిత్తం నిధుల వెచ్చింపు మొత్తం ఎయు భరిస్తుందని ఆమె తెలిపారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా విజేతలను అభినందిస్తున్న పాపారావు

### జాతీయ స్థాయి క్రీడా విజేతలకు అభినందన

**ప్రజాశక్తి - ఆలమూరు**

ఇటీవల చెన్నైలో జరిగిన జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలలో మెడల్స్ సాధించిన విద్యార్థులను పారిశ్రామికవేత్త మురళీకష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు మంగళవారం అభినందించారు. సీనియర్ "బి" విభాగంలో మెరిపే సత్యకాంత్ గోల్డ్ మెడల్, రొట్టె చందు సిల్వర్ మెడల్, బాలికల విభాగంలో బద్దా వీరవేణి సిల్వర్ మెడల్ సాధించినట్లు కోచ్ వెంకటలక్ష్మి తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10వేలు పాపారావు అందజేశారు. విజేతలను పాపారావుతో పాటు పలువురు అభినందించారు.

### 6న విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాశక్తి-మండపేట**

పట్టణ పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతులు చెట్ల కొమ్మల తొలగింపు చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 6న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు రామచంద్రపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై. విజయనంద్ మంగళవారం తెలిపారు. రాజారత్న థియేటర్, బ్యాంక్ కాలని, గొల్లల్లగుంట, తర్వాణి పేట, సుమేధ స్కూల్, అపొస్తలిక్ చర్చి తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

### ఓర్వలేక మానసికంగా వేధింపులు

**బండారులంక సర్పంచ్ పెనుమాల సునీత ఆవేదన**

**ప్రజాశక్తి-అమలాపురం రూరల్**



పెనుమాల సునీత, సర్పంచ్

గ్రామానికి చెందిన వైసిపిలో కొంతమంది పెద్దలు తన ఎదుగుదలను సహించలేని, ఓర్వలేని విధముగా తనను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం బండారులంక గ్రామ సర్పంచ్ గా ఎన్నికయ్యానని, అలాగే 2014లో బండారులంక-2 ఎంపిటిసి సభ్యురాలిగా వైసిపి నుంచి ఎన్నికైనట్లు తెలిపారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి క్రియాశీలకంగా పార్టీలో పనిచేస్తూ అన్ని విధాల తనవంతు సేవ చేస్తున్నానని అన్నారు. అంతేకాకుండా సిఎం జగన్ దయాత్ర చేసినప్పుడు కూడా పాదయాత్రలో పాల్గొని పార్టీకి నిరంతరం తన సేవలు అందిస్తున్నానని అన్నారు.

ఈ మధ్యకాలంలో బండారులంక గ్రామ సర్పంచ్గా ఎన్నికైన తర్వాత పార్టీలోని కొంతమంది పెద్దలు తన ఎదుగుదలను సహించలేకపోతున్నారని మండిపడ్డారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉంటూ పార్టీ ప్రకటించిన ప్రతీ కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా అనేక విధాలుగా పార్టీకి సేవ చేస్తూ ఇప్పటి వరకూ పార్టీలో ఒక కార్యకర్తగానే ఉన్నానని అన్నారు. పార్టీలోని కొంతమంది పెద్దలు తన పై బురద జల్లుతూ గ్రామంలో జరిగే ఏ కార్యక్రమానికి ఆహ్వానించకుండా కనీసం ప్రోటోకాల్ పాటించకుండా తనను పార్టీకి దూరం చేయాలనే ఉద్దేశంతో మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఒక గ్రామ సర్పంచ్ గా తనను పాల్గొనకుండా పోలీసులు చే గృహనిర్బంధం చేసి కనీసం ఇంటి నుండి బయటకు రానీయకుండా ఆపేశారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొనాలని అనేక విధాలుగా పోలీసు వారిని, పార్టీ నాయకులను బతిమలాడిన పట్టించుకోకుండా ఇంటి వద్ద నిర్బంధించారని అన్నారు. పార్టీ అధిష్టానం వారికి తనపై జరుగుతున్న మానసిక దాడిని తెలియజేయాలనే ఉద్దేశంతో తన ఆవేదనను తెలియజేశారు.

## ఘనంగా మాజీ సిఎం రోశయ్య జయంతి

**ప్రజాశక్తి - మామిడికుదరు(పి.గన్నవరం)**

పి.గన్నవరంలో డొక్కా సీతమ్మ ఆక్విడక్టు వద్ద ఎపి మాజీ సిఎం, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పి.గన్నవరం గ్రామ శాఖ అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ పాబోలు కష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పి.గన్నవరం మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పెంటపాటి శ్రీనివాసు పాల్గొని రోశయ్య చిత్రపటానిక పూలమాల వేసి నివాళులర్పించారు. విశిష్ట అతిథిగా జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బొడ్డు సునీత పాల్గొనిపంచాయతీ స్వీపర్లకు దుప్పట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు బొడ్డు గోపాలకష్ణ, జల్లూరి సాయి కష్ణ, ముంగండ గ్రామ సంఘ అధ్యక్షుడు జల్లూరి నాగేశ్వర గుప్తా, మండల సంఘ ఉపాధ్యక్షులు పాబోలు సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి కూరపాటి లీలా ప్రసాద్, సంఘ గౌరవ అధ్యక్షులు శ్రీఘాకొళపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** కొణిజేటి రోశయ్య జయంతిని కాట్రేనికోన వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల ఉప అధ్యక్షుడు కొత్త



రోశయ్య చిత్రపటానికి పూలమాలు వేసిన నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం

గుండు రాంబాబు, గ్రంధి నానాజీ ఆధ్వర్యంలో గ్రంధి నానిబాబు కాంప్లెక్స్ వద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెరుకు సత్య రామకష్ణ, గ్రంధి సత్యనారాయణమూర్తి, కంచర్ల శ్రీను, చెరుకు బుజ్జి, రాంబాబు రామలింగయ్య, రాంబాబు, చిట్టూరి కృష్ణ వైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### హాస్టల్ విద్యార్థులకు బస్‌పాస్‌ల అందజేత

**ప్రజాశక్తి - ఆలమూరు**

స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు మండలంలోని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు బస్ పాస్‌లను మంగళవారం అందజేశారు. ఆలమూరులోని హాస్టల్ నుంచి కొత్తూరు సెంటర్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రెండు కి.మీ దూరం ఉండటంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను హాస్టల్ వార్డెన్ వెంకటరమణ గుణ్ణం రాంబాబు దష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన స్పందించి విద్యార్థులకు ఆర్‌టిసి బస్సు పాసులు అందించేందుకు ముందుకు వచ్చి ఉచితంగా అందజేశారు. దీంతో విద్యార్థులకు సౌకర్యం కల్పించిన సర్పంచ్ రాంబాబును పలువురు అభినందించారు.

### ఎండు చేపల తయారీపై శిక్షణ

**ప్రజాశక్తి-కాట్రేనికోన**

కాట్రేనికోన మండల పరిధిలోని పల్లం పంచాయతీ తుఫాను భవనంలో మత్స్యశాఖ, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మత్స్యకార మహిళలకు మంగళవారం రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో నాణ్యమైన ఎండు చేపలు, ఎండు రొయ్యల తయారీ విధానం, నిల్వ చేయు విధానం, మార్కెటింగ్ వంటి విషయాలపై అవగాహన కల్పించారు, శిక్షణ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ ఉప సంచాలకులు సిహెచ్.శ్రీనివాసరావు, మత్స్య శాఖ అభివద్ధి అధికారులు పాల్గొన్నారు.

### పలువురికి ఎంఎల్ఎ వేగుళ్ల పరామర్శ

**ప్రజాశక్తి- కపిలేశ్వరపురం**

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. అంగర గ్రామంలో అనిశెట్టి పెద్దకాపు, చిలుకూరి శ్రీనివాస్, లొల్ల బాబ్జి, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. మాచర గ్రామంలో అడప రామయ్య కుటుంబ సభ్యులను, టేకి గ్రామంలో దోనేపూడి భూషణం కుటుంబాన్ని పరామర్శించారు.




విగ్రహావిష్కరణలో పాల్గొన్న తోట తదితరులు

### పొట్టి శ్రీరాములు విగ్రహం ఆవిష్కరణ

**ప్రజాశక్తి-మండపేట**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్మించిన పొట్టి శ్రీరాములు విగ్రహన్ని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిషత్ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం చెంతనే ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు బాపు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా నిర్మించిన వీడియో సమావేశహాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఎంపిడిఒ ఐదం రాజు, ఎంఇఒ నాయుడు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత సమావేశంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా ప్రగతిని అధికారులు వివరించారు.

కార్టూ'నిజం'



ఎన్నికలప్పుడు... ఫ్రీగా ఇచ్చి అలవాటు చేసి.. ఆ తర్వాత వదిలేస్తే మన దబ్బంతా పిండేశారు గదరా...!!!!

## విప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళి

**ప్రజాశక్తి-యంత్రాంగం**

జిల్లాలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనఇ అల్లూరి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**అమలాపురం** స్థానిక కలెక్టరేట్ నందు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా , జిల్లా ఎస్పి ఎస్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గొప్పపోరాట యోధుడని అన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకు తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరని అన్నారు. **ముమ్మిడివరం** సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి కె.వెంకటలక్ష్మి, వి.సత్యవతి పూలమాలవేసి నివాళులర్పించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దుర్గాప్రసాద్ ప్రతి నిధిగా పాలుగుని వారు మాట్లాడుతూ మన్యం విప్లవ వీరుడు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన ధీరుడు అల్లూరి సీతారామరాజు కొనియాడారు. కార్యక్రమంలో జి.అనంతలక్ష్మి, జి.హైమావతి, దొమ్మేటి వీరరాఘవులు, నిమ్మకాయల వెంకటేష్, లక్ష్మణరావు, జయలక్ష్మి, దుర్గ మహేశ్వరి, విజయ, విత్తనాల ఏడుకొండలు, వీర్రాజు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ రామచంద్రపురం లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరిది ప్రత్యేకమైన ఘట్టం అని దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుడని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, శివల సర్పంచ్ అనసూరి సాయి బాబు,పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సంగమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయులు ముత్యాల మాణిక్యంబ, చిట్టూరి వెంకట శ్రీధర్, మండలంలో వెలగతోడు, ద్వారపూడి గ్రామాలలో సాయి భవన్ నిర్మాణ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు పిండి కాళిదాసు, జెడ్.మేడపాడు వ్యవసాయ పరపతి సంఘ చైర్ పర్సన్ దంతులూరి శ్రీరామవర్మ, గ్రామ ఉప సర్పంచ్ తులా శేషారావు తదితరులు అల్లూరి చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దాట్ల కష్ణంరాజు, చేకూరి రమేష్ రాజు, తులా రంగారావు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కె.జాన్ లింకన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎఇ మురళి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ పోసమ్మ, ఎఒ వి.రామ స్వరూప్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో సిఐటియు ఆధ్వర్యంలో అల్లూరి జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్రేయపురం** అల్లూరు సీతా రామ రాజు జయంతి కార్యక్రమాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ నాతి బుజ్జి, ఉపాధ్యక్షులు పెన్మత్స బంగార్రాజు, పరిపాలనాధికారి టివి.సురేంద్రరెడ్డి తదితరులుపాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమంలో 126వ జయంతి వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ అధికారులు, పాల్గొన్నారు. కపిలేశ్వరపురం గ్రామం అల్లూరి సీతారామరాజుపేటలో గ్రామ శెట్టిబలిజ సంఘం ఉపాధ్యక్షుడు కొప్పిశెట్టి వాసు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. **అంబాజీపేట** కె.పెద్దపూడిలో అల్లూరి సీతారామరాజు జయంతిని మురళీకష్ణం రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే అంబాజీపేట గ్రంథాలయ రీడర్ ఫారం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న లక్ష్మీనారాయణ

### ఎంఇఒగా లక్ష్మీనారాయణ బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి-మామిడికుదురు**

మండల విద్యా శాఖాధికారిగా ఎస్‌వివిఎస్.లక్ష్మి నారాయణ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. కోరుకొండ మండలం లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై వచ్చారు. ఇప్పటి వరకూ కోన హెలీనా ఇన్‌చార్జ్ గా విదులు నిర్వహించారు. నూతన ఎంఇఒకు ఎంఇఒ-2 ఎమ్. వెంకన్నబాబు, ఉపాధ్యాయులు, ఎంఆర్ సి సిబ్బంది, హైస్కూల్ కమిటీ చైర్మన్ లు, పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేరాలు ఘోరాలు

## ఏడుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడిలో అమ్మ సూపర్ మార్కెట్ వెనుక గొడౌన్‌లో పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను మంగళవారం అరెస్టు చేశామని ఎస్ఐ ఎస్‌కె.జానీభాషా తెలిపారు. వారి నుంచి రూ.12 వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. జూదాలు నిర్వహించినా, ఆడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి -మండపేట

తనను చంపేస్తానంటూ బెదిరింపులకు దిగారంటూ స్థానిక మఠం వీధిలో నివశిస్తున్న కె.సీతారాంమోహనరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కోన అప్పారావు తెలిపారు. సీతారాంమోహనరావు కుమార్తె చెల్లూరి కుమారిధనలక్ష్మికి వివాహం చేశాడు. ధనలక్ష్మి భర్తతో వరకట్నం కోసం వేధించడంతో కుమారునితో కలిసి తండ్రి వద్ద ఉంటోంది. గత నెల 30న చెల్లూరి వీరేంద్రకుమార్, సురేంద్ర కలిసి సీతారాంమోహనరావు ఇంటికి వచ్చారు. తలుపులు బాది బూతులు తిట్టి చంపేస్తానని బెదిరించారు. దీంతో రావు భయంతో కేకలు వేశారు. చుట్టుపక్కలవారు వచ్చేసరికి పారిపోయారు. దీనిపై ఆయన పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## రూ.6.50 లక్షల సొత్తు చోరీ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక శెట్టి బలిజ కళ్యాణమండపం సమీపంలోని ఆళ్లూరు మునిలక్ష్మి నారాయణ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు రూ.6.5 లక్షల విలువైన సొత్తును చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లక్ష్మీ నారాయణ ఇంటివద్ద బట్టల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నారు. ఈ నెల ఒకటవ తేదీన తన బావమరిది ఉద్యోగ విరమణ కార్యక్రమం కోసం హైదరాబాదుకు వెళ్లారు. ఇంటి పక్కనే వుంటున్న నారాయణ సోదరుడు గురునాథం ఈ నెల 3న ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని ఫోనులో సమాచారం ఇచ్చారు. నారాయణ ఈ నెల 4న ఉదయం వచ్చి చూడగా ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో రూ.70 వేల నగదు, రూ.5.82 లక్షల విలువ చేసే బంగారం, వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్



అమలాపురం రూరల్ మండలం తాండవపల్లికి చెందిన గుత్తుల పద్మ(42) అదృశ్యమైనట్లు నాగమణి ఫిర్యాదు మేరకు అమలాపురం తాలూకా పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఆమె సుమారు 5 అడుగుల 3అంగుళాలు పొడవు, చామన చాయలో ఉంటుందన్నారు. అదృశ్యమైన సమయంలో పసుపు రంగు చీరను కట్టుకుందని తెలిపారు. పద్మ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 9440796562, 9440796525 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.



ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్న ఎంపిపి సునీత తదితరులు

## జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ఉచిత సేవలు అందుతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి రాయుడు సునీత అన్నారు. మంగళవారం ఇంజరంలో సర్పంచ్ ముద్దన వెంకట శివరాం ప్రసాద్ అధ్యక్షత జగనన్న సురక్ష సభను నిర్వహించారు. ఎంపిపి ముఖ్యఅతిథిగా హాజరై 426 మందికి మంజూరైన ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, ప్రత్యేక అధికారి లక్ష్మీనరసయ్య, దున్న శ్రీకాంత్, ఎంపిటిసి సభ్యులు కె.కిరణ్‌కుమారి, పెయ్యల కొండబాబు, మల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు సుధారాణి, ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

వివిధ కోర్టు కేసులకు లోక్ అదాలత్‌లో సత్వర పరిష్కారం దొరుకుతుందని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చిన్నచిన్న సమస్యలతో కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగి విలువైన సమయాన్ని, ధనాన్ని కోల్పోవద్దని హెచ్చరించారు. ఇరు పార్టీలను నొప్పించకుండా తీర్పు వెలువరించే ఒక మహత్తరమైన ప్రక్రియ లోక్ అదాలత్ అన్నారు. ఈ నెల 22న జరుగునున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పట్నాయక్ తెలిపారు. అడబాల రాజ్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో చూడు గేదె మృత్యువాత

ప్రజాశక్తి - గండేపల్లి

ఉప్పలపాడు గ్రామ సరిహద్దుల్లో హైవే పక్కన విద్యుదాఘాతానికి గురై చూడి గేదె మృత్యువాత పడింది. ఉప్పలపాడుకు చెందిన ఐనకోటి స్వామి గేదెలను మేపుకొని జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగే మంగళవారం ఉదయం హైవే పక్కన ఖాళీ ప్రదేశానికి మేతకోసం తీసుకెళ్లాడు. మెయిన్ బాక్స్ కరెంటు స్తంభం ఉన్న ప్రదేశంలో మేతకు మేస్తుండగా గేదె విద్యుదాఘాతానికి గురై చనిపోయింది. ఈ గేదె విలువ రూ.90 వేలు ఉంటుందని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ సుస్మిత, ఎలక్ట్రికల్ ఎఇ సునీత ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తనకు న్యాయం చేయాలని రైతు వారిని వేడుకొన్నాడు.

# యానాం వార్తలు



కాలువను పరిశీలిస్తున్న ఆర్‌ఎఒ

## ఫ్రెంచ్ లింకింగ్ ఛానల్ పరిశీలన

నల్ల చెరువు తదితర మంచినీటి చెరువుల్లో పూర్తిస్థాయిలో నీరు లేకపోవడంతో మంగళవారం ఆర్‌ఎఒ మునిస్వామి పిల్లంకలో ఉన్న ఫ్రెంచ్ లింకింగ్ ఛానల్‌ను పరిశీలించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని పిడబ్ల్యూడి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇఇ వీర సెల్వం, జెఇ యాళ్ల వీరాస్వామి, జ్యోతిరాజు పాల్గొన్నారు.



అల్లూరి జయంతిలో పాల్గొన్న ఆర్‌ఎఒ, ఇతర అధికారులు, యువకులు

## ఘనంగా అల్లూరి జయంతి

అల్లూరి సీతారామరాజు జయంతిని, వివేకానంద, పింగళి వెంకయ్య వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న వారి విగ్రహాలకు ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, సివి షణ్ముగం, ఎస్ఐ నూకరాజు, దాట్ల దేవదానం రాజు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంపి వంగా గీత

## అంగన్‌వాడీల సేవలను ఎనలేనివి

ప్రజాశక్తి - జగ్గంపేట

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సేవలను ఎనలేనివని ఎంపి వంగా గీత అన్నారు. జగ్గంపేట ఐసిడిఎస్ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. సిడిపిఒ పూర్ణిమ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ జిల్లాల విభజనకు ముందు అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయాలు దూరంగా ఉండేవన్నారు. ప్రస్తుతం వీటిని నియోజకవర్గానికి తీసుకొచ్చారన్నారు. అన్ని రకాల సదుపాయాలు జగ్గంపేట సిడిపిఒ కార్యాలయంలో ఉంటాయన్నారు. కాకినాడ పిఒ ప్రవీణ మాట్లాడుతూ గతంలో కంటే మెరుగైన మెనూను ప్రభుత్వం గర్భిణులు అందిస్తున్నారన్నారు. జగ్గంపేట సిడిపిఒ పూర్ణిమ మాట్లాడుతూ కార్యాలయంలో చాలా వరకూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్ సునీత, సూపర్‌వైజర్లు అమ్మాజీ, పోచమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



## జిజిహెచ్‌కు 78 యూనిట్ల రక్తం దానం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పారిశుధ్య, సెక్యూరిటీ కాంట్రాక్టర్ గోకేడ రాంబాబు కుమార్తె, దివంగత స్వర్ణ భారతి జయంతి సందర్భంగా పలువురు మంగళవారం జిజిహెచ్‌కు 78 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. రక్తదాతలకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమలత దేవి, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ రమేష్, ఆర్‌ఎంఒ రాహుల్ తదితరులు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి, 300 మంది రోగులకు ఉచితంగా భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో గోకేడ రాంబాబు, మువ్వల విష్ణు పాల్గొన్నారు.

## సబ్సిడీపై టమాటా అందజేత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పెరుగుతున్న టమాటా రేటును దృష్టిలో పెట్టుకుని సబ్సిడీతో కేజీ రూ.50లకు టమాటాను అందిస్తున్నామని కాకినాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఉన్న రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన సబ్సిడీ టమాటా విక్రయ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతుబజార్ ఎస్టేట్ అధికారులు గోవిందరాజులు, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రోశయ్య జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం



రోశయ్య జయంతిలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు, సభ్యులు

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 90వ జయంతి వేడుకలు మంగళవారం జిల్లాలో పలుచోట్ల నిర్వహించారు. కాకినాడ [illegible] హాల్లో అధ్యక్షుడు లింగమల్లు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రోశయ్య జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ది గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పెద్ది రత్నాజీ మాట్లాడుతూ రోశయ్య ఆంధ్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. ఆర్థిక మంత్రిగా 15 సార్లు రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఒకే ఒక ఆర్థిక మంత్రి రోశయ్య అన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దంగేటి ప్రసాద్, వి.ఆనంద్, బాదం మధు, సిరి శ్రీనివాస్, సాయిరాం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. గండేపల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య జయంతిని నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షులు కొత్త చిన్నవీరభద్ర రావు ఆధ్వర్యంలో జడ్‌పి హైస్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 400 మంది పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి రోశయ్య చేసిన కృషిని వివరించారు. ఆర్యవైశ్యులకు సంబంధించిన ఏ విషయమైనా వెంటనే స్పందించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం వాలంటరీ కమిటీ సభ్యులు సాయి, సంఘం నాయకులు మండవిల్లి సుబ్బారావు, కోటేశ్వరరావు, ఎం.వెంకటరత్నం, వి.బాబ్జి, బత్తుల నానాజీ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. **కాజులూరు** లక్ష్మీ జ్యూయలర్స్ ప్రాంగణంలో రోశయ్య జయంతిని నిర్వహించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వరదా శేషారావు, కార్యదర్శి బలభద్రుని మల్లేశ్వరరావు కార్యవర్గ సభ్యులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వరద శేషారావు మాట్లాడుతూ రోశయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.రాజా, పి.సూర్యనారాయణమూర్తి, బి.శ్రీనుబాబు, కె.సీతారామం, ఎన్.శ్రీనివాస్, బి.నారాయణ పాల్గొన్నారు

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సత్యనారాయణరెడ్డి

కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఉన్నత శిఖరాలకు చేరాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి ఎస్‌వి.సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మంగళవారం ఆయన సాధారణ తనిఖీలు నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డితో కలిసి ఆయన కళాశాలలో తరగతి గదులను సందర్శించి, నూతన అడ్మిషన్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సదుపాయాలను విద్యార్థులు వినియోగించుకుంటూ ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలన్నారు. పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే కళాశాల అభివృద్ధి నిమిత్తం జరుగుతున్న నాడు - నేడు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటుగా కళాశాల కమిటీ సభ్యులు సమకూర్చి అందజేసిన నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో అన్నదాతలకు కష్టాలు

ప్రజాశక్తి -కరప

జగన్ పాలనలో రైతులు నష్టాలు, అప్పుల్లో నిండా మునిగిపోయారని మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. వేములవాడ శివారు సిరిగలపల్లి లంక గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. మేనిఫెస్టో కరపత్రాలను పంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మాజీ సభ్యులు బుంగా సింహాద్రి, క్లస్టర్ ఇన్‌ఛార్జి పలివెల జానకిరామయ్య, నాయకులు పెంకే దుర్గారావు, అనుసూరి శ్రీను, గుత్తుల నాగేశ్వరరావు, నాగం బాబులు, పాల్గొన్నారు.

## పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఆలమూరు

పెనికేరు గ్రామ శివారు ఒఎన్‌జిసి రిగ్ వద్ద నుండి గుమ్మిలేరు వరాల కాలువ వరకు సాగునీరు అందించే ప్రధాన పంట కాలవ పూడికతీత పనులను గ్రామ సర్పంచ్ వనెం చిన్నావతి జార్జిబాబు ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర ఉన్న ఈ పంట కాలువలో భారీ ప్రోక్లైన్ సహకారంతో పనులు చేపట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని ఆనుకుని ఉన్న పంట కాలువ కొన్ని దశాబ్దాలుగా 500 ఎకరాల పంట భూమికి సాగునీరు అందిస్తుందన్నారు. గత కొంతకాలంగా డంపింగ్ యార్డ్ నుండి కోడు కాలువ ద్వారా వస్తున్న చెత్త పేరుకుపోయి నీరు ముందుకు ప్రవహించకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల కోరిక మేరకు తమసొంత నిధులతో పనులు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి-మండపేట

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. మంగళవారం మండపేట పట్టణంలోని28వ వార్డులో కౌన్సిలర్ మొండి భవాని మురళితో కలిసి రాణి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వర్షాకాలం దష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. దోమలు, క్రిమి కీటకాలు ప్రబలకుండా ఉండేందుకుగాను ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువలేకుండా చూసుకోవాలన్నారు. పారిశుధ్యంపై ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, వైస్ ఛైర్‌పర్సన్ పిల్లి గణేశ్వరరావు, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, యరమాటి వెంకన్నబాబు, ఇన్‌స్పెక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరుకు చెందిన రెడ్డి బుల్లబ్బు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ గుణ్ణం రాంబాబు దాతల సహకారంతో పాటుగా తన వంతు సహాయాన్ని కలిపి రూ.20 వేలను మంగళవారం బాధితునికి అందించారు. అలాగే ఆ కుటుంబానికి అండగా నిలబడడానికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి చేయూతని అందించాలని ఆయన కోరారు.

## శరీర దృఢత్వానికి వ్యాయామం దోహదం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

శరీర దృఢత్వానికి వ్యాయామం ఎంతగానో దోహదపడుతుందని ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ అనసూరి నరసింహమూర్తి అన్నారు మంగళవారం ఆయన లొల్లలో మెయిన్ పాఠశాల భవిత సెంటర్లో ప్రత్యేక ప్రతిభావంతులు గల వికలాంగులకు వ్యాయామం చేయించి తల్లిదండ్రులు వారిపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించి వారితో ఎలా మెలగాలో తెలియజేశారు

## టిడ్కో గృహాల అమ్మకాలు చెల్లవు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక గొల్లపుంత కాలనీలోని టిడ్కో గృహాల అమ్మకాలు చెల్లుబాటు కాదని వాటిని అమ్మినా కొనుగోలు చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ త్రిపర్ణ రామ్‌కుమార్ అన్నారు. లావాదేవీలు జరిపిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేకాకుండా ఫ్లాట్స్ స్వాధీనం చేసుకుంటామన్నారు.

# శానిటేషన్ పనుల తనిఖీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నగరంలో 8వ వార్డులో జరుగుతున్న శానిటేషన్ పనులను అదనపు కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు మంగళవారం తనిఖీ చేశారు. కొన్నిచోట్ల చెత్త తొలగింపులో సిబ్బంది అలసత్వాన్ని గుర్తించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తడి పొడి- చెత్తను వేర్వేరుగా ఇవ్వాలన్నారు. సేకరించిన చెత్తను విభజించి హూపర్ టిప్పర్ వాహనాల్లో తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం కూడా చెత్త సేకరణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఆ మేరకు చెత్తను సేకరించే ఏజెన్సీకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంహెచ్ఒ పృథ్వీచరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ టి.ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో :: కాకినాడ**

**ఓ.ఎస్.నెం. 82/2007**

బిట్వీన్:
పాలకుర్తి సుబ్బారావు (డైడ్) వగైరాలు ...వాదులు
అండ్
వి.అన్నపూర్ణమ్మ వగైరా ...ప్రతివాద్లు
టు: డి-25: మండా రమ్య, తండ్రి: లేటు మండా పార్వతీశం, డో.నెం. 3-65/2ఎ, మధురా నగర్, కాకినాడ.

పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందుచే శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమన్లు జారీ చేయమని ఆర్డరు వేయుచూ దావా ది.17-07-2023 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు వాయిదా రోజు అనగా **ది.17-07-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు శ్రీ కోర్టు వారు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు విన్నవించుకొనవచ్చును.** లేనిచో మీ పరోక్షమందు తీర్మానింపబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఉప్పులూరి రామారావు
కాకినాడ, అడ్వకేట్, కాకినాడ.
01-7-23. సెల్: 99490 45514

ప్రకటన
**మహారాజశ్రీ పెద్దాపురం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**ఓ.ఎస్.నెం. 229/2022**

బిట్వీన్:
మద్దూరి వెంకట రమణ ...వాది
మరియు
దాసరి రాంబాబు, తండ్రి: వీర్రాజు, రెసిడెంట్ ఆఫ్ డో.నెం. 6-24, మార్కెట్ వీధి, జగ్గంపేట టౌన్ & మండల్, కాకినాడ జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీపై వాది దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపియున్ననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున వాది కోరిక మేరకు శ్రీ కోర్టు వారు మీకు ఈ పబ్లికేషన్ రూపంలో దావా నోటీసులు అందజేయమని ఆర్డరు వేసియున్నారు. సదరు కేసు **ది.14-07-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. పై తేదీన కోర్టు యందు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని ఉదయం గం॥ 10:30 ని॥లకు కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియపరచుకోవలెను.** లేనిచో మీ పరోక్షమున దావా పరిహారములు పరిష్కరించబడును.

షేక్ వల్లీబాబు
సెల్: 99480 12322
కాపిశెట్టి శ్రీనివారావు
పెద్దాపురం, సెల్: 99481 32846
05-7-23. న్యాయవాదులు, పెద్దాపురం.

**మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ**

**O.S. No. 316/2022**

*Between:*
Gummella Akhilandeswari, W/o. (late) Venugopal, Hindu, aged 47 years, House wife, D.No. 31-4-10/1, Dulla Street, Rangayyanaidu Street, Kakinada. ***...Plaintiff***
AND
Gullapudi Sivananda Kiran, S/o. late G.N.V.N.S.Vara Prasad, Hindu, aged 46 years, Business, D.No. 28-7-52/P, Chitturi vari Street, Kakinada. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-7-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎస్.వి.ఎస్.కృష్ణప్రసాద్
రాజమండ్రి ఎన్.ఎస్.గణేష్
03-7-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

ప్రకటన
**మహారాజశ్రీ పెద్దాపురం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**ఓ.ఎస్.నెం. 229/2022**
**ఐ.ఎ.నెం. 202/2022**

బిట్వీన్:
మద్దూరి వెంకట రమణ ...వాది
మరియు
దాసరి రాంబాబు, తండ్రి: వీర్రాజు, రెసిడెంట్ ఆఫ్ డో.నెం. 6-24, మార్కెట్ వీధి, జగ్గంపేట టౌన్ & మండల్, కాకినాడ జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీపై వాది దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపియున్ననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున వాది కోరిక మేరకు శ్రీ కోర్టు వారు మీకు ఈ పబ్లికేషన్ రూపంలో దావా నోటీసులు అందజేయమని ఆర్డరు వేసియున్నారు. సదరు కేసు **ది.14-07-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. పై తేదీన కోర్టు యందు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని ఉదయం గం॥ 10:30 ని॥లకు కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియపరచుకోవలెను.** లేనిచో మీ పరోక్షమున దావా పరిహారములు పరిష్కరించబడును.

షేక్ వల్లీబాబు
సెల్: 99480 12322
కాపిశెట్టి శ్రీనివారావు
పెద్దాపురం, సెల్: 99481 32846
05-7-23. న్యాయవాదులు, పెద్దాపురం.

## తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగి పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో 15 ఏళ్లుగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించామని ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ తెలిపారు. కాలనీలో రూ. 28 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకును ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల ముందు కాలనీ సందర్శించినప్పుడు ప్రజలు చెప్పిన సమస్యలను దష్టిలో ఉంచుకుని ఒక్కొక్కటిగా పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి డి.సాగర్, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, దున్న జనార్ధనరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌తోనే ప్రజా సంక్షేమం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా సంక్షేమం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మంగళవారం 3వ వార్డులో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అమలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, గృహ సారథులు, కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
**మహారాజశ్రీ రామచంద్రాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.No. 37/2018**

***Between:***
Ramesh Kumar ***...Plaintiff***
**AND**
Gubbala Srinivasa Rao ***...Defendant***
***Defendant***
Gubbala Srinivasa Rao, S/o. Subbarao, Age 37 Years, Hindu, R/o. Vegayammapeta, Ramachandrapuram Mandal, E.G.Dist., RC Puram D.M.C.

పై నెంబరు గ్రంథములో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై దావాను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు సమన్లు కోర్టు నుండి పంపగా మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు అమలు జరుపుటకు **ది.10-07-2023వ తేదీన వాయిదా వేసియున్నారు.** కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట ది.10-07-2023వ తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేని ఎడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చేయ్యగలరు.

**K.GOVINDA RAJULU**
Advocate, Kunduru,
రామచంద్రాపురం, K.Gangavaram Mandal.
03-07-2023. Cell: 98664 70830

**మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా అండ్ సెషన్సు జడ్జి వారి కోర్టులో**

**O.S.No. 13 of 2023**

***Between:***
కుర్మా మార్తాండ ప్రభాకరరావు & అదర్సు ...వాదులు
**AND**
కుర్మా నాగరత్నం ...ప్రతివాది
***TO: ప్రతివాది:***
Smt. Kurma Nagaratnam, W/o. K.V.K.Suryam, Opp. Polalamma Temple, C/o. Donnthamsetty Bullibabu House, Jagannapeta, H/o. Mogalikuduru, Mamidikuduru Mandal, Razole JCJ Court Limits, Dr.B.R.Ambedkar Konaseema Dist, Erstwhile E.G.Dt.

పై నెంబరు దావాలో ప్రతివాది కుర్మా నాగరత్నం అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా మీకు పై నెంబరు దావాలో దావా నోటీసులు పంపించిన సదరు నోటీసులు మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందు శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా మీరు **ది.10-07-2023వ తేదీ పగలు 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు ఏమయినా ఉన్నచో తెలియజేసు కోవలసిందిగా మీకు ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది.** మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

**//By Order Of The Hobourable Court//**
**M.RAVI RAM**
**SMT. M.SRIDEVI**
Advocates, Razole.

**మహారాజశ్రీ రాజోలు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజోలు**

**ఓ.ఎస్.నెం. 52/2023**

మధ్య:
గుల్లింక మురళీ వెంకట సత్యనారాయణ ...వాది
మరియు
1) మల్లాడి రాజమ్మ
2) పొన్నమండ భవాని
3) జగతాని రాంబాబు
4) కొల్లు యమునా దేవి
5) జగతాని సత్యనారాయణ ...ప్రతివాదులు

ప్రకటన

***3వ ప్రతివాది:*** జగతాని రాంబాబు, తండ్రి: జగతాని సత్యనారాయణ, డో.నెం. 1-55/1, గూడపల్లి, మలికిపురం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

***5వ ప్రతివాది:*** జగతాని సత్యనారాయణ, తండ్రి: లేటు స్వాములు, డో.నెం. 1-55/1, గూడపల్లి, మలికిపురం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా 3వ మరియు 5వ ప్రతివాదులు అయిన మీకు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, సదరు పై నెంబరు దావాలో 3వ మరియు 5వ ప్రతివాదులు అయిన మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు **ది.18-08-2023వ తేదీన హాజరయ్యి మీ ఆక్షేపణలు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని తెలియపరచుకొనవలెను.** అటుల కాని ఎడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీసుకొను చర్యలకు, మీరు బాధ్యులగుదురు అని ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

రాజోలు, పొన్నాడ సూర్యారావు
3-7-23. వాది తరపు న్యాయవాది.